
Panchayati Raj

# Evaluation of Panchayathi Raj System in India & AP

## భారత్ & ఆంధ్ర ప్రదేశ్ లో పంచాయితీరాజ్ వ్యవస్థ :73వ రాజ్యాంగ సవరణ చట్టం –ప్రధాన మార్పులు

**-G.S.RAMGOPAL, Sr. Faculty, Extension Training Center, Samalkot**

# Listen the Voice of Mahathma



# భారత దేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ : ప్రస్తుత స్థితి

- భారతదేశంలో గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు 68.8% లేదా 88.3 కోట్ల జనాభా
- 2017 లో 70.4 % (3,47, 76, 389) రాష్ట్ర జనాభా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తుంది
- వీరి సంక్షేమం మరియు అభివృద్ధి కోసం 1960 లలో భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో పంచాయతీ రాజ్ సంస్థలు స్థాపించబడ్డాయి
- మొదట రాజ్యాంగం లో 4వ భాగం నందు గల ఆదేశిక సూత్రాలలో ఆర్టికల్-40 & 7వ షెడ్యూల్ లోని -రాష్ట్ర జాబితాలో 5వ అంశంగా చేర్చబడింది

# ఆధునిక కాలంలో – ఆరు దశలు

- A. ప్రాచీన మధ్య యుగాలు
- B. ఆధునిక యుగం
- 1. బ్రిటిష్ పాలనా కాలం (1757- 1947)
- C. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత
- 2.నెహ్రూ కమ్యూనిటీ డెవలప్మెంట్ శకం1952-1956
- 3. బల్వంత్ రాయ్ మెహతా శకం 1956 – 1966
- 4. అశోక్ మెహతా శకం 1966 – 1992

5. రాజ్యాంగబద్ధ స్థానిక ప్రభుత్వాల శకం 1992- 2010

- 6. ఆర్థిక అధికార వికేంద్రీకరణ శకం 2010 – 2020

# స్వాతంత్ర్యంకు పూర్వం స్థానిక ప్రభుత్వాలు

- 5 మంది పెద్దలతో కూడిన పంచాయతీలు(పాంచ్-5)
- Vedic Period – Gramas,sabhas,samithis
- Post vedic period –Ghanas,sanghas
- చంద్ర గుప్త మౌర్య – గ్రామ సభ,గ్రామిక్
- చోళులు –ఉర్,సభ,మహా సభ
- కుల పంచాయతీలు
- Local Bodies - Towns (Nominated)
  1687 మద్రాసు మునిసిపల్ కార్పొరేషన్
- 1870 -పట్టణాలలో స్థానిక సంస్థలపై లార్డ్ మాయో తీర్మానం
- 1882 - లార్డ్ రిప్పన్ తీర్మానం Local Self-Government (Municipal Functions), - Father of Local self Governments in India

# గ్రామ స్వరాజ్




**1930 మరియు 1940 స్వాతంత్రోద్యమ సమయంలో గాంధీజీ "గ్రామ స్వరాజ్యం" ప్రాధాన్యత సంతరించుకుంది**

" గ్రామ స్వరాజ్యం అంటే ప్రతి గ్రామం స్వయంపాలన చేసు కుంటూ ఓ గణతంత్ర రాజ్యంగా విలసిల్లడం.తన మౌళిక అవసరాలను తానే తీర్చుకుంటూ ఇరుగుపొరుగు గ్రామాలతో ఇచ్చి పుచ్చుకొంటూ ,స్వయం సమృద్ధమై స్వయం ప్రతిపత్తి గల గ్రామాలుగా తయారు కావడం అని అర్థం"

# స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగం పరమైన మద్దతు

- **ఆదేశిక సూత్రాలు( Directive Principles) - IV వ భాగం,ఆర్టికల్ 40**

"The State shall take steps to organize village panchayats and endow them with such powers and authority as may be necessary to enable them to function as units of self-government"

- **రాజ్యాంగం 7వ షెడ్యూల్ – స్టేట్ లిస్టు నందు పొందుపరచబడినది.**


It is the States that have been charged with the responsibility for devolution of powers to the Panchayats.

# స్థానిక ప్రభుత్వాలకు బీజాలు

- కమ్యూ్యానిటి డెవలప్మెంట్ ప్రోగ్రాం (1952)
- నేషనల్ ఎక్స్టెన్షన్ ప్రోగ్రాం (1953)
- బల్వంతరాయ్ మెహతా కమిటీ (1957)
- అశోక్ మెహతా కమిటీ (1977)

- 1957లో బల్వంత్ రాయ్  మెహతా చేసిన సిఫార్సులను పురస్కరించుకొని 1959 అక్టోబర్ 2 న రాజస్థాన్ లోని నాగౌర్ లో పంచాయతీ వ్యవస్థను ప్రారంభించారు
- ఆంధ్ర ప్రదేశ్ 1959 నవంబర్ 1 వ తేదిన శంషాబాద్ నందు పంచాయతీ వ్యవస్థను ప్రారంభించిన రెండవ రాష్ట్రంగా ఘనత సాదించింది
- 1960 నాటికి దేశంలో అన్ని రాష్ట్రాలలో పంచాయతీ వ్యవస్థ ప్రారంభమైనది

# బల్వంతరాయ్ మెహతా కమిటీ (1957)
# (ఫాదర్ ఆఫ్ పంచాయతీరాజ్)




- 1959 లో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ కు కమిటీ సిఫార్సులు
- రాజస్థాన్ తర్వాత మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ అమలు చేసిన 2 వ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

# పంచాయతీరాజ్ సంస్థలు బలహీనపడటానికి కారణాలు

- రాజ్యాంగ ప్రతిపత్తి లేకపోవడం
- SC/ST/BC/ మహిళలకు సరియైన ప్రాతినిధ్యం లేకపోవడం
- ఎన్నికలు సక్రమంగా జరిపించక పోవడం
- చేయవలసిన విధులపై స్పష్టత లేకపోవడం
- బాధ్యతలను నిర్వర్తించడానికి కావలసిన నిధులు,అధికారాలు ఇవ్వక పోవడం
- ప్రజలను  ఈ సంస్థల పట్ల చైతన్య పరచకపోవడం
- స్థానిక నాయకత్వానికి సరైన శిక్షణ లేకపోవడం

# స్థానిక సంస్థలను బలపరచడం కోసం 73 వ రాజ్యాంగ సవరణ చట్టం

- 1992: డిసెంబర్ లోక్ సభ 73rd మరియు 74th రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించడం జరిగింది.
- 1993: ఏప్రిల్ 24 న 73 వ రాజ్యాంగ సవరణ బిల్లు 1992 అమలు లో కొచ్చినది.
  (ఏప్రిల్ 24-జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం)
- రాజ్యాంగం నందు అదనంగా చేర్చబడిన 9,9 -ఎ విభాగాల ద్వారా పంచాయతీలు ,మునిసిపల్ సంస్థలు స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించబడినవి.243 (a )నుండి 243 (o) వరకు
  15 ఆర్టికల్స్ చేర్చబడినవి
- అదనంగా చేర్చబడిన 11 వ షెడ్యూలు నందు 29 అంశాలు చేర్చబడినవి.వాటిపై పంచాయతీలకు అధికారం బదలాయించవచ్చు అని చెప్పబడినది

## 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా , 1993 లో  ఏక రూప నిర్మాణంతో మూడు అంచెలలో పంచాయతీ వ్యవస్థ ఏర్పాటు


- 1995నాటికి దేశంలో అన్ని రాష్ట్రాలలో ఏక రూప నిర్మాణంతో మూడు అంచెలలో పంచాయతీలను ఏర్పాటు చేసారు.
- **1996 లో పెస (PESA) చట్టం** ద్వారా కొన్ని ప్రత్యేక ఏర్పాట్లతో పంచాయతీ రాజ్ వ్యవస్థను గిరిజన ప్రాంతాలకు కుడా  విస్తరించబడింది
- **2016 నాటికి 31 లక్షల మంది ప్రజా ప్రతినిధులతో** ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజా స్వామ్య దేశంగా అవతరించింది.
- 73వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేసేందుకు 2004 మే 27 న కేంద్ర ప్రభుత్వం **పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖను ఏర్పాటు** చేసింది.

- **జిల్లా పంచాయతీ**
- **పంచాయతీ సమితి**
- **గ్రామా పంచాయతీ**

# 73 వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థలో వచ్చిన ప్రధాన మార్పులు

- 243-ఎ - గ్రామ సభ ఏర్పాటు-కనీసం 2 సార్లు తప్పనిసరిగా జరపాలి (ఇప్పుడు 4 సార్లు )
- 243-బి. - దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాలలో మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థ
- 243-సి. - 3 స్థాయిలలోజనాభా ప్రాతిపదికన పంచాయతీల నిర్మాణం
- 243-డి. -S C/ST లకు జనాభా ప్రాదిపదకన రిజర్వేషన్స్. అన్ని అంచెలలో 30% స్థానాలు మహిళ లకు కేటాయింపు (ఇప్పుడు మన రాష్ట్రంలో 50%)
- 243-జి – పంచాయతీల అధికారాలు,భాద్యతలు.పంచాయతీరాజ్ సంస్థలకు స్థానిక ప్రభుత్వాలు గా గుర్తింపు. పంచాయతీరాజ్ సంస్థలకు11 వ షెడ్యూలు నందలి 29 అంశాలను కేటాయించవచ్చు అని సూచిం చారు.
- 243-ఐ - రాష్ట్ర ఆర్థిక కమీషన్ ఏర్పాటు
- 243-కె - రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు
- అన్ని స్థాయిలలో సభ్యుల ఎన్నిక ప్రత్యక్షంగా జరగాలి.కానీ మండల,జిల్లా అధ్యక్షుల ఎన్నిక మాత్రం పరోక్షంగా జరగాలి.సర్పంచ్ ల ఎన్నిక రాష్ట్రాల ఇష్టానికి వదిలి వేయడం జరిగింది. మనకు ప్రత్యక్షం గా జరుగుతోంది.
- 5 సంవత్సరముల కొకసారి తప్పనిసరిగా ఎన్నికలు-మధ్యంతరమైతే 6 నెలలలోపు
- వెనుక బడిన వర్గాల రిజర్వేషన్ రాష్ట్రాలకు వదిలివేయబడినది.
- 243 జెడ్(d) -జిల్లా ప్రణాళికా కమిటీ ఏర్పాటు

# 73 వ రాజ్యాంగ సవరణ తర్వాత



# భారత రాజ్యాంగం ,ఆర్టికల్ 243 -g పంచాయతీరాజ్ సంస్థలను స్థానిక ప్రభుత్వాలు అని గుర్తించింది

**Powers, authority and responsibilities of Panchayats.-**

**Subject to the provisions of this Constitution, the Legislature of a State *may, by law, endow* the Panchayats with such powers and authority as may be necessary to enable them to function as *institutions of self-government* and such law may contain provisions for the devolution of powers and responsibilities upon Panchayats at the appropriate level, subject to such conditions as may be specified therein, with respect to-**

**(a) the preparation of plans for economic development and social justice;**

**(b) the implementation of schemes for economic development and social justice as may be entrusted to them including those in relation to the matters listed in the Eleventh Schedule.**

# ఆంధ్ర ప్రదేశ్ లో పంచాయతీ రాజ్ వ్యవస్థ
## ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994

# ఆంధ్రప్రదేశ్ లో పంచాయతీరాజ్ కు సంబంధించి ముఖ్య మైలురాళ్ళు

- 1959 లో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ(బల్వంతరాయ్ మెహతా కమిటీ సిఫార్సులు)
- ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీల చట్టం 1964
- ఆంధ్రప్రదేశ్ మండల ప్రజా పరిషత్,జిల్లా పరిషత్,జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి చట్టం 1986(అశోక్ మెహతా కమిటీ సిఫార్సులు)
- ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994
- ఆంధ్రప్రదేశ్ PESA చట్టం 1998
- ఆంధ్రప్రదేశ్ జిల్లా ప్రణాళిక కమిటీ చట్టం 2005

# Empowerment of PRIs in AP- Post 73rd & 74th Amendments

PESA ACT 1996
AP PR (Amendment) Act, 1998
(Act No.7 of 1998)
AP PESA Rules, 2011

DEVOLUTION OF FUNCTIONS
FUNDS IN 10 CORE DEPTS.2008

CONSTITUTION OF DISTRICT
PLANNING COMMITTEES 2007

STATE FINANCE COMMISSION

STATE ELECTION COMMISSION

RESERVATION OF SEATS
TO SC/ST/BC/WOMEN

A.P. PANCHAYAT RAJ ACT 1994

# షెడ్యూల్ ప్రాంతాలకు పంచాయతీల విస్తరణ(ఎ.పి పెసా చట్టం)-1998

ఆంధ్రప్రదేశ్ లో విస్తరించిన 5వ షెడ్యూలు(పాక్షిక గిరిజన ప్రాంతాలు) జిల్లాలు
1.విశాఖపట్టణం2.విజయనగరం 3.శ్రీకాకుళం 4.తూర్పుగోదావరి 5.పశ్చిమ గోదావరి
36 మండలాలు,1586 గ్రామాలు,588 పంచాయతీలు

పెసా చట్టం షెడ్యూల్ ప్రాంతాల భౌగోళిక నేపధ్యాన్ని ,గిరిజనుల ప్రత్యేక జీవన విధానాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామసభకు ప్రత్యేక అధికారాల నిచ్చింది.

- వారి ఆచార సాంప్రదాయాలను, వారి సాంస్కృతిక విలక్షతను,సామాజిక వనరులను అనుసరించి వివాదాలను పరిష్కరించడాని,నిర్ణయాలను తీసుకోవడానికి అధికారం కలిగి ఉంటుంది.
- ప్రణాళికలు,ప్రాజెక్టులు,కార్యక్రమాల ఆమోదం
- లబ్దిదారుల ఎంపిక
- నిధుల వినియోగ ధృవపత్రం
- చిన్న తరహా అటవీ ఉత్పత్తుల పై యాజమాన్య హక్కులు
- సంతల నిర్వహణకు అధికారం
- షెడ్యూల్ ప్రాంతాలలో భూమి అన్యాక్రాంతం కాకుండా చూసే అధికారం
- స్థానిక ప్రణాళికలు ,వాటికి కావలసిన వనరుల పై నియంత్రణ


# ఆంధ్రప్రదేశ్ లో పంచాయతీరాజ్ వ్యవస్థల తీరు

| 1952-59 | 1959-1985 | 1986-1993 | 1994-2006 | 2007 |
|---|---|---|---|---|
| District | Zilla Parishad | Zilla Praja Parishad | Zilla Parishad | Zilla Praja Parishad |
| Block | Panchayat Samithi | Mandal Praja Parishad | Mandal Parishad | Mandal Praja Parishad |
| Village | Gram Panchayat | Gram Panchayat | Gram Panchayat | Gram Panchayat |
| | | | GmSabha | GramSabha |


# వికేంద్రీకరణకు ప్రాతిపదికలు

- వికేంద్రీకృత వ్యవస్థల ఏర్పాటు ,వాటికి చట్టబద్దత కలిపించడం.
- సంస్థలు చేయవలసిన విధులనుస్పష్టంగా పేర్కొనడం
- సంస్థల బాధ్యతలను నిర్వర్తించడానికి కావలసిన నిధులను ఏర్పాటు చేయడం .
- బాధ్యతలను నిర్వర్తించడానికి కావలసిన సిబ్బందిని ఆ సంస్థల ఆధీనంలో ఉంచడం .
- నిర్ణయాలు తీసుకునే స్వతంత్రత కల్పించడం

# మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థలో ప్రజా ప్రతినిధులు



# ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994 ,30th May 1994 నుండి అమలులోకి వచ్చింది




- 8 parts – 278 sections

Section 1 to 147- related to GP activities

Section 148 to 176 - related to M.P

Section 177 to 199 –related to Z.P

Section 200 to 234 –related to elections

Section 235 to 242 –related to S.F.C

Section 242a to 242 i –related to PESA

Section 243 to 267 –related miscellaneous issues

Section 268– power of the Government to make rules on this Act

Section 269 to 278 – bylaws, fines etc

# 2008 లో రాజ్యాంగం,11 వ షెడ్యుల్ ,29 అంశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ సంస్థలకు G.o ల రూపంలో బదలాయించిన అంశాలు

- Agriculture
- Animal Husbandry
- Fisheries
- B.C.Welfare
- Education
- Rural Development
- Women and Ch.Welfare
- Medical, and Health
- Rural Water Supply
- Social Welfare

# స్థానిక ప్రభుత్వాల ముఖ్య పాత్ర

- నిర్ణయాలు తీసుకోవడంలో ప్రజా భాగస్వామ్యంను ప్రోత్సహించడం
- అంతర్గత వనరులను పెంచుకోవడం ద్వారా స్థానిక పరిపాలన సాగించడం.ప్రజలకు కనీస సౌకర్యాలను కలగచేయడం
- సూక్ష్మస్థాయి అభివృద్ధి ప్రణాళికలను రూపొందించడం,ప్రజల అవసరాలను గుర్తించడం
- ప్రజలకు వారి హక్కులు,పరిస్థితులపై అవగాహన కలగచేయడం
- ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంలోనూ,స్వయం సంవృద్ధి సాధించడంలోనూ సహాయపడడం

# పంచాయతిరాజ్ సంస్థల బాధ్యతలు

| | జిల్లా పరిషత్ | మండల పరిషత్ | గ్రామ పంచాయతీ |
|---|---|---|---|
| 1) | మండల స్థాయి అభివృద్ధి ప్రణాళికలను క్రోడీకరించి జిల్లా స్థాయి ప్రణాళిక తయారీ-DPC | గ్రామ స్థాయి అభి వృద్ధి ప్రణాళికలను క్రోడీకరించి మండల స్థాయి అభివృద్ధి ప్రణాళిక తయారీ | ప్రజల భాగస్వామ్యంతో వారి అవసరాల గుర్తింపు, గ్రామ స్థాయి అభివృద్ధి ప్రణాళికల తయారీ |
| 2) | గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో వివిధ శాఖలు,మండల పరిషత్ లతో సమన్వయం | గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలు,పర్యవేక్షణ | ప్రజలకు కనీస పౌర సేవలైన త్రాగునీరు,పారిశుద్ధ్యం,రోడ్లు, వీధిదీపాల ఏర్పాటు,నిర్వహణ |
| 3) | కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల రూపకల్పనలో పాలుపంచుకోవడం | గ్రా.ప కు సాంకేతిక సహకారం అందించడం | స్థానికంగా స్వంత ఆదాయ వనరులను పెంపొందించు కోవడం |
| 4) | గ్రా.పం & మ.పరిషత్ లకు నిధుల పంపిణీ. Monitoring & Evaluation | జిల్లాపరిషత్ & గ్రా.పం లతో ఆర్గానిక్ లింక్ కలిగి ఉండడం | లబ్ధిదారుల ఎంపిక,విజిలెన్స్ కమిటీల ఏర్పాటు |

# కార్యాచరణ(ఫంక్షనల్) కమిటీలు

## జిల్లా పరిషత్ (స్టాండింగ్ కమిటీలు)

1. ప్రణాళిక
2. గ్రామీణాభివృద్ధి
3. వ్యవసాయం
4. విద్య మరియు ఆరోగ్యం
5. మహిళా సంక్షేమం
6. సాంఘిక సంక్షేమం
7. పనులు


## మండల పరిషత్

1. సహజవనరుల కమిటీ
2. మానవ వనరుల కమిటీ
3. మౌళిక సదుపాయాల కమిటి క

## గ్రామ పంచాయతీ


1. సహజవనరుల కమిటీ
2. మానవ వనరుల కమిటీ
3. ప్రణాళిక కమిటీ
4. స్వయం సహాయక సంఘాలు & ఉపాధి
5. మౌళిక సదుపాయాల కమిటి

# ఆంధ్రప్రదేశ్ లో పంచాయతిరాజ్ శాఖ పరిపాలనా యంత్రాంగం నిర్మాణం



# గ్రామ సచివాలయం - ప్రజల ముంగిట వద్దకే పాలన

## వివిధ శాఖల మధ్య ఏకీకరణ/సమన్వయము తీసుకురావడం



# జి.ఓ.యం.యస్. నెం. 110, తేది 19-7-2019 & 149 [ PR&RD(MDL-II), తేది 30-09-2019

- వివిధ ప్రభుత్వ సేవలు,సంక్షేమ పథకాలను సింగిల్ విండో పద్ధతి ద్వారా ప్రజలకు చేర్చడం కోసం గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు
- గ్రామ పంచాయతిలో పనిచేసే ఉద్యోగులందరూ స్థానిక ప్రభుత్వ ఉద్యోగులుగా ఆ గ్రామ పంచాయతీకి బాధ్యత వహించాలి
- ఫంక్షనల్ అసిస్టెంట్లు తమ విధి నిర్వహణలో నియమాల ఆధారంగా గ్రామ పంచాయతీకి ఆధీనులై పనిచేయాలి
- ఫంక్షనల్ అసిస్టెంట్లు గ్రామ పంచాయతి మరియు గ్రామసభ సమావేశాలకు హాజరై వివిధ శాఖల ఏకీకరణకు కృషి చేయాలి.
- గ్రామ అభివృద్ధి ప్రణాళికలను అనుసరించి దీర్ఘకాలిక మరియు వార్షిక ప్రణాళికల తయారీలో ఫంక్షనల్ అసిస్టెంట్లు పాల్గొనాలి.
- పంచాయతీ కార్యదర్శి కన్వీనర్ గా వున్న సచివాలయం ద్వారా అన్ని సేవలను సిటిజన్ ఛార్టర్ ప్రకారం అందించటంలో ఫంక్షనల్ అసిస్టెంట్లు పని చేయాలి.

Thank you ! I salute 

